# 'డబ్బులు కావాలి'

## భానుమతీ రామకృష్ణ

ప్రతిరోజూ నేను మా స్టుడియోకి వెళ్తూంటాను ఏదో ఒక టైములో. ఒక్కోసారి ఒంట్లో బాగాలేక పోయినా, డ్రైవర్ లీవు తీసుకొన్నా నేను వెళ్ళడానికి వీలుపడదు. మా స్టుడియో గార్డెన్ పక్గైరా కేర్ టేకర్ బి.ఆర్. నాయుడు, స్టుడియో కాంపౌండ్‌లో వుండే ఒక అవుట్ హవుస్‌లో భార్యాబిడ్డలతో కాపరం వుంటువ్నాడు.

అతనికి మూడేళ్ళ కొడుకు వున్నాడు. వాడువాడి వయసుకంటే తక్కువగా కనిపిస్తాడు. కారణం వాడితండ్రిలాగేచాలాపొట్టిగావుంటాడు. వాడిమొఖం అంతకంటే తమాషాగా వుంటుంది. ఎందుకో వాణ్ణి చూడగానే నవ్వొస్తుంది. వాణ్ణి ఓసారి చూసి వూరుకోలేం. మరొకసారి వాణ్ని చూసినవ్వాలనిపిస్తుంది... ఎందుకంటే వాడెప్పుడూ నవ్వుతూనే వుంటాడు మూతి ఒకపక్కకి పెట్టి.

వాడికొక కన్ను చిన్నది. వాడు వంకరగా మూతిపెట్టి నవ్వేప్పుడు ఆ చిన్న కన్ను పూర్తిగా మూసుకుపోయి వాడి ముఖం మరీ తమాషాగా కనిపిస్తుంది. కొత్త ఎత్తు వరసలో వున్న పై వళ్ళన్నీ చిగుళ్ళు కనిపించేట్లు ఒకవైపుకి మూతి వంకరపెట్టి నవ్వుతూ మెడ ఒక వైపుకు వాల్చి వాడిలో వాడు ఆనందంగా నవ్వుతూంటాడు.

వాడు నవ్వేప్పుడు నోట్లోంచి ఓ వైపు కొత్త చొంగ కూడా తొంగిచూస్తుంటుంది. మాసినబట్టల్లో ఎప్పుడూ మట్టిలో ఆడుకుని దుమ్ముధూళీ కొట్టుకున్నతల వెంట్రుకలు ముఖంమీద చిందర వందరగా పడుతూంటే వాడి ఆనందంలో వాడు నవ్వుతూంటాడు. వంకరమూతితో అందంలేకపోయినాకురూపి కాని వాడి ముఖంలో ఏదో తమాషా అయిన ఆకర్షణ భగవంతుడు కల్పించాడు

నేనెప్పుడు కారుదిగి ఆఫీసు రూమ్‌లోకి వెళ్తున్నా ఏ పక్కనుంచో పరిగెత్తుకు వస్తాడు "అమ్మగారొచ్చారు అమ్మగారొచ్చారు" అని ఆనందపడిపోతూ! నోట్లోంచి ఒకవైపుకొత్త చొంగకార్తుంటే తలపక్కకి వాల్చి మూసుకుపోయిన చిన్న కన్నుతో నవ్వుతూ "అమ్మగారూ డబ్బులియ్!" అంటాడు చెయ్యి చాపి.

నేను వాడు అడిగినప్పుడు చిల్లరుంటే చిల్లరో, రెండు రూపాయలుంటే నోటుగానో అదీలేక అయిదురూపాయలుంటే అలాగే ఇచ్చేస్తుంటాను వాడిచేతికి. "లేదు" అనేందుకు, వాడిని అసహ్యించుకొనేందుకు బుద్ధి పుట్టదు. అది వాడి ప్రత్యేకత.


నేను ఒక్కోసారి స్టుడియోకి వెళ్ళని రోజు వాడు నేను వెళ్ళి కూర్చునే ఆఫీసు రూముదగ్గరకొచ్చి "అమ్మగారు రాలేదా" అని అడుగుతాడట!

"లేదురా! యీరోజు అమ్మగారురాలేదు" అని అక్కడివాళ్ళుచెప్తే "ఎందుకు రాలేదు" అని అడుగుతాట్ట: వాళ్ళు కావాలని వాణ్ణి ఏడిపించడానికి "రోజూ నువ్వు అమ్మగార్ని డబ్బులడుగుతున్నావని ఆమె రాలేదు" అని వాళ్ళు చెప్తే వాడు వాడి మామూలు వంకరనవ్వు నవ్వి "అబద్ధాలు చెప్తున్నారు! అమ్మగారు నాకు డబ్బులియ్యడానికేగా వస్తారిక్కడికి!".... అంటాట్ట!

ఎందుకంటేనేను వాడికి డబ్బులివ్వగానే వాడు ఒక్కక్షణం కూడా అక్కడుండకుండా యింటికి పరుగెత్తిపోయి వాళ్ళమ్మ చెయ్యి పట్టుకుని చాక్‌లెట్టు కొనిమ్మని అంగడివేపు లాక్కెడతాట్ట!

ఆవిడ కొనిచ్చిన చాక్‌లెట్లో, బిస్కట్లో తింటూ పక్కనే వున్న స్కూలు పిల్లల ఆటలు చూడ్డంలో మునిగిపోయేవాడు. మళ్ళీ అక్కడ నేనున్నంతసేపూ కనిపించేవాడుకాడు.

నేను స్టూడియోకివస్తే వాడికి చెప్పమని అక్కడ తోటవాడితో చెప్పినట్లున్నాడు వాడు. ఒక్కోసారి నేను లేటుగా వెళ్తే తోటవాడు మారంలోవున్న అవుట్‌హవుస్‌కి గబ గబ వెళ్ళి "ఒరేరాముా అమ్మగా






రొచ్చారు రారా:" అని కేకేసేవాడు! అది విని వాడు గబగబ పరుగెత్తు కొచ్చేవాడు. ముఖం అంతా చెమట. దుమ్ము కొట్టుకొని వుండేవాణ్ణిచూసి "యింత అసహ్యంగా అమ్మగారి దగ్గరికెళ్తే డబ్బులిస్తారా? ముఖం కడుక్కొని శుభ్రంగా వెళ్లాలి" అని తోట వాడు వాణ్ణి మళ్ళీ వెనక్కి తరిమేవాడు. దూరాన్నుంచే వాడు నన్ను చూసి "అమ్మగారూ యిప్పుడే వత్తా!" అని ఓ వంకర నవ్వు నవ్వి వాళ్ళమ్మ దగ్గరికి పరుగెత్తి "అమ్మగారొచ్చారు నా మొఖం కడిగి పౌడరెయ్యి. అమ్మగారు డబ్బులిస్తారు" అంటూ వాళ్ళమ్మచేత హడావిడిగా మొఖం కడిగించుకుని సరిగా తుడుచుకో కుండానే ఆ తడిమీద పౌడరంతా పూయించుకుని తెల్లి తెల్లగా సున్నపు సుద్దలా పేచ్ పేచ్‌గావున్న పౌడరు ముఖంతో వంకర నవ్వు నవ్వుతూ పరుగెత్తుకొచ్చి నా ముందు నిలబడి. "అమ్మగారూ! డబ్బులియ్...." అన్నాడు.—

నేను వాణ్ణి ఏడిపించడానికి "ఎందుకివ్వాలిరా? అన్నాను. అది విన్న వాడు తలఒకవైపుకి వాల్చి. అదే వంకర నవ్వుతో "మొన్నిచ్చావ్‌గా" అన్నాడు. నేను ఒక్కక్షణం స్టన్ అయ్యాను.

"మొన్నిస్తే యివ్వాళివ్వాలా" అన్నాను నవ్వుతూ. నా మాట విన్న వాడు అదే వంకర నవ్వుతో నా వైపుచూసి "నిన్నెందుకు రాలేదూ?" అన్నాడు. "హారి పిడుగా వీడు యింతదాకా వచ్చాడే?....మా మేనేజరూ అక్కౌంటెంటూ నవ్వడం మొదలెట్టారు.

"రోజూ అమ్మగారిన్ని డబ్బు లడగొచ్చా! "అన్నాడు అక్కౌంటెంట్. వాడు అదే నవ్వుతో కాలు నేలమీద రాస్తూ తలవంచి "అమ్మగారు డబ్బులిత్తేనేగా చాక్‌లెట్ కొనుక్కుంటాను." అన్నాడు. అది విని మళ్ళీ నా చుట్టూ వున్న వాళ్ళు నవ్వారు. 'పొట్టివాడు గట్టివాడే' అంటూ వాడు ఏదో గొప్పగా మాట్లాడేసినందుకు అందరం నవ్వుతున్నామని వాడూ మాతోబాటు వాడి చిన్న కన్ను పూర్తిగా మూసుకుపోయేంతగా నవ్వాడు. వాడిలో వాడు ఆనంద పడిపోతూ.

మొత్తానికి నేను స్టూడియోకి వెళ్ళినప్పుడంతా రామూగాడు నా దగ్గరికి పరుగెత్తుకు రావడం "అమ్మగారూ డబ్బులియ్." అని మెడ ఒక పక్కకి వాల్చి వంకర నవ్వుతో అడగడం. నేను నవ్వుతూ వాడికి డబ్బులివ్వడం వాడు తీసుకుని పరిగెత్తిపోవడం ఆఫీసు దగ్గర అందరికీ ఒక ఎంటర్‌టెయిన్‌మెంట్‌గా తయారియింది.

ఒక రోజు స్టూడియోకెళ్ళేసరికి ఆఫీసు దగ్గరవాడు చాలాసేపు దాకా రాలేదు! అలవాటుగా వాడికోసం నాలుగువేపులా చూశాను. ఎక్కడా వాడు కనిపించలేదు. తోటమాలిని పిలిచి "రాముడు ఎక్కడా ?" అని అడిగా.

పాపం వాడికి జ్వరం అమ్మా! రెండు రోజులుగా! ఆ జ్వరంలో గూడా "అమ్మగారొచ్చారా" అని వాళ్ళమ్మని అడిగాడంట. నిద్దట్లో "అమ్మగారూ మొకం కడుక్కొని పౌడరేసుకొచ్చాను-డబ్బులియ్" అని కూడా కలవరిస్తున్నాడంటమ్మా పాపం!" అని తోటవాడు చెప్తుంటే నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

నేను స్టూడియోకి వెళ్ళిన వెంటనే వాడూ వాడి మాసిన బట్టలూ, పొట్టి కమ్నా వంకర నవ్వూ, బుంగమూతీ. "అమ్మగారూ డబ్బు లియ్" అని తనకేదో బాకీ వున్నట్లు అడిగే వాడి అమాయక ధోరణి నేను వాడి కోసం తప్పనిసరిగా రెండో అయిదో చిల్లరగానో చిల్లర నోట్లగానో స్టూడియోకెళ్ళే ముందే మార్చి తీసుకువెళ్ళే స్థానం నాలో నాకు తెలీకుండా నే సంపాదించుకొన్నాడు. మొదట్లో ఒక రూపాయి బిళ్ళ వాడి చేతిలో పెట్టేదాన్ని.

అదే గొప్ప డబ్బనుకున్నాడు. రెండో సారి రెండురూపాయలనోటిస్తే యిదొద్దమ్మ గారూ రూపాయియ్యి" అని తిరిగి యిచ్చే వాడు. యీలోగా అక్కడి వాళ్ళు వాడికి జ్ఞానోపదేశం చేశారు. 'రూపాయి కంటే రెండు రూపాల నోటు ఎక్కువ' అని. నోటుతో చాలా చాక్లెట్లు వస్తాయనీ. అప్పట్నుంచీ వాడు నోటిస్తే తీసుకొని పరుగెత్తేవాడు.

ఆ రోజు వాడికోసం కొత్త నిక్కరు చొక్కా తీసుకొచ్చాను. పాపం వాడు జ్వరంతో పడుకొనున్నాడంటే వాడిని చూట్టానికి వాళ్ళ అవుట్ హౌస్ కెళ్ళా.

## రేపటి నిజం

సౌజన్యాన్ని సంహరించి
అహంకారాన్ని సంతరించుకున్నాం!
సౌందర్యాన్ని కాలరాచి కుహనా
సౌందర్యాన్ని పూజిస్తున్నాం
హృదయంలో స్వార్థం
వదనంలో నటనా హాసాల నాట్యం
సాటివారిని తెగనరికి

మేటిగా నిలవాలని తపిస్తున్నాం
ఇదేయిదే మానవనైజం
మార్పు రాదన్నది యిప్పటి నిశ్చయం
మారకపోతే బ్రతుకులేదన్నది రేపటి నిజం.

—ఎస్. బదరినాథ్

తోటవాడూ నాతో కూడా వచ్చి రాము వాళ్ళమ్మకు నేను వచ్చానని ముందుగా వెళ్ళి చెప్పాడు. రాము తల్లి వాడికిప్పుడే గంజి మానిచ్చి నిద్ర పుచ్చి నేను వచ్చా నని ఖంగారుపడిపోతూ చాప తీసుకొచ్చి వేసింది.

కుటీర మంచం మీద పడుకుని నిద్ర పోతున్న వాడిని చూపించి. "అమ్మగారు వచ్చారా! అని కలవరిస్తా వున్నాడమ్మా." అని కళ్ళు తుడుచుకుంది. జ్వరం తగ్గిం దనీ పత్యం పెట్టాననీ చెప్పింది. వాడికి మందులూ టానిక్కులూ యిప్పించమని పంద రూపాయలు రామమూర్తి చేతిలో పెట్టి, వాడికని తెచ్చిన కొత్త డ్రస్సు కూడా యిచ్చి అవసరమైతే మా ఫామిలీ డాక్టరుకు కూడా చూపించమనీ చెప్పి వచ్చేశాను. వాడు నవ్వుతూ కనిపించక పోవడం వల్ల ఆ రోజంతా మనసు కల తగా వుండింది. మర్నాడు డ్రైవర్ రానందువల్ల రెండు రోజుల తర్వాత స్టుడియోకి వెళ్లాను.

నేను వస్తున్నట్టు వాడికెవరో చెప్పినట్లు న్నారు. నేను ఆఫీసు ముందు కారు దిగు తూనే మారాన్నుంచి "అమ్మగారొత్తారు" "అమ్మగారొత్తారు" అంటూ పరుగెత్తు కొస్తున్నాడు. నేనిచ్చిన కొత్త డ్రస్సు వేసుకొని, అప్పుడే కడిగినతడి ముఖం మీద పౌడరు పొడలు పొడలుగా మెత్తుకుని చేతులో ఒక పూలగుత్తి పట్టుకుని పరు గెత్తుకొచ్చి నా ముందు నిలబడ్డాడు. అదే వంకర నవ్వుతో ఒక కన్ను మూసుకుపో




బ్రాంచీలు : 29 & 30. T. S. R. మునిసిపల్ కాంప్లెక్స్. ద్వారకానగర్, విశాఖపట్టణం
రిట్జ్ హోటల్ రోడ్. ఆదర్శనగర్, హైదరాబాద్; పోస్టాఫీస్ దగ్గర, చిక్కడపల్లి, హైదరాబాద్

# అనామకుడి డైరీ

## 'రుణా ఖాన్'

నా సహచరుడు. మిత్రుడు రుణా ఖాన్ సెక్రెటేరియెట్‌లో చాలా పేరుమోసిన అప్పుల మాస్టర్! (అప్పులు పెట్టడంలో కాదు తీసుకోవడంలో) నాకంటే సర్వీస్‌లో సీనియర్.

అప్పట్లో అతని అసలు స్వరూపం తెలియనందువల్ల ఇతరుల వ్యక్తిగత వ్యవహారాల్లో ముక్కు దూర్చి లాగడంలో శ్రద్ధ లేనందువల్ల. అతని విషయం ఆదిలో అవగాహన కాలేదు.

అప్పులు అవసరమయినవాళ్ళు ఎంతమందో. వడ్డీకి అప్పులు యివ్వవలసిన అవసరంగలవాళ్ళూ అంతే మంది వుండేవారు. అయితే కాబూలీ వాళ్ళకీ వీళ్ళకీ తేడా ఏమిటంటే. కాబూలీవాడు కత్తి దగ్గర పెట్టుకుని ఛురీ పట్టుకు పోతాడు. వీళ్ళు జీతాలు యిచ్చే సమయానికి (అంతా ఒకటే ఆఫీసు కుటుంబం వాళ్ళుకదా మరి!) చిరునవ్వుతో. దగ్గర వుండి. వడ్డీ లెక్క పెట్టుకుని తీసుకు పోతారు. అంతా పెద్ద మనుష్యుల వ్యవహారం. మాటలు తప్ప - కత్తులూ కటార్లూ వుండవు.

రుణా ఖాన్‌కి ఒకసారి అర్జంటుగా అయిదు వందలు అప్పు కావాల్సి వచ్చింది.

అంతకుపూర్వం ఒకసారి నేను వాడుకగా కొనే కొట్లో ఖాతా పెట్టిస్తే. బియ్యం. పప్పులు వగైరా అనాజ్ సామాన్లు కొనుక్కుంటానన్నాడు. వాడికి చాలా మంది పిల్లలు. నేను చూశాడు.

అయితే యీ అయిదు వందలు చాలా అర్జంటుగా అవసరం అయింది. ఖాన్‌గారి భార్యగారి వైద్యం కోసం.

అందుకని. అడపాతడపా అవసరం అయినప్పుడు నాకు అప్పిచ్చే చేబదుళ్రావ్ జ్ఞాపకం వచ్చాడు. ఇతగాడు ప్రావిడెంటు ఫండ్‌లోన్ అనీ. మోటారుసైకిల్ లోన్ అనీ. పండగలోన్ అనీ. ఎన్నిరకాల లోన్లు వస్తాయో అన్నీ తీసేసుకుని (ఉద్యోగులకి ప్రభుత్వం యిచ్చే లోన్లన్నీ వడ్డీ లేకుండానో. నామమాత్రపు వడ్డీతోనో నే కదా!) ఆ డబ్బు అంతా వడ్డీకి తిప్పుతూ వుంటాడు.

నాకు మా ఆఫీసులో ఏ నెల కానెల ఖచ్చితంగా చేసిన అప్పు తీర్చేస్తానని మహ చెడ్డ పేరుంది. అందుకని నేను చెప్పగానే. అప్పివ్వడానికి చేబదుళ్రావ్ సంతోషంగా ఒప్పుకున్నాడు. 'మీరు చెప్పబట్టి యిస్తున్నాను గురూగారూ.' అని మరీ మరీ చెప్పి. మరీ యిచ్చాడు. ఏదో బాధ పడుతుంటే సాయం చేసే అలవాటు అని లెక్క చెయ్యలేదు

అయితే రుణా ఖాన్ తరవాత నెల కట్టవలసిన వడ్డీ కట్టనే లేదు. ఇదీ అదీ కలిపి వచ్చే నెల యిచ్చేస్తానంటే చేబదుళ్రావ్ చప్పుడు చెయ్యలేదు. ఇలా ఆరేడు నెలలు గడిచాక. అనుమానం వచ్చి ఖాన్ ఇంటికి వెళ్ళి అడిగితే.

"ఇంటికి వచ్చి అప్పు తీర్చమనడానికి నీకెన్ని గుండెలు. ఛే! నీ కేసు నాకు బుద్ధుందా? యీ బస్తీలో నా పరువేంగాను!

ఇంకోసారి యిల్లా వచ్చి అడిగావంటే. పొడిచి పారేస్తా-ఖబడ్దార్" అని ఆ వాడలో పరువుగల ఆ వ్యక్తి కోపగించుకున్నాట్ట!

దాంతో తారెత్తిపోయిన చేబదుళ్రావ్ మాయింటికి వచ్చాడు. అప్పువాళ్ళు మా యింటికి రావటం మా యింటా. వంటా లేదు. మునిసిపాలిటీవాళ్ళ టాక్సులు కూడా మా ఆవిడే స్వయంగా వెళ్ళి ఆఫీసులో కట్టి వస్తుంది.

తను యిచ్చిన అప్పుని ఎల్లాగైనా తీర్పించమనీ. అసలు వడ్డీ అయినా యిప్పించమనీ (అప్పటికే అది అసలంత అయింది!) నా బాధ్యతమీదనే తాను అప్పిచ్చాననీ చేబదుళ్రావ్ చాలా బాధ పడ్డాడు.

ఖాన్ అడిగితే నీ పేరు చెప్పానుగాని ఇందులో నా బాధ్యత ఏముందని నేను. జామీను లేకుండా ఎవరండీ అప్పిచ్చేది. మీ జామీనుమీదనే యిచ్చానని అతను. నేనెప్పుడు జామీను యిచ్చానని నేను. ఏమైనాసరే. ఖాన్ యివ్వకపోతే. మీరు యివ్వవలసిందేనని అతను.

జామీను యివ్వడంలో యింత "పీకులాట పంచాంగం" వుందని అంతవరకు తెలియదు. సరేలే. ఆ సమయం వస్తే. ఆ డబ్బు నేనే కట్టేసి. నా బస్తీలో నా పరువు. ఖాన్ బస్తీలో అతని పరువు కాపాడ్డానికి నిశ్చయించుకున్నాను.

అయితే. ఆ అవసరం రాలేదు. ఈ దరిద్రం అప్పుమీద నీళ్ళువదులుకున్న చేబదుళ్రావ్ మళ్ళీ కనబడలేదు. ఇంకా ఒత్తిడిచేస్తే ఖాన్‌చేత పొడిపించి పారేయిస్తాననుకున్నాడో. ఏమో!

నీతి: అప్పు తీసుకున్న వాడికంటే. జామీను వున్నవాడి బాధ్యత ఎక్కువ అని సర్వులూ తెలుసుకోవలసింది!

— వేమరాజు నరసింహారావు

తూంటే తల ఒక పక్కకి వాల్చి సిగ్గుపడి పోతూ చేతిలో పూలగుత్తి నాకిచ్చాడు.

వెంటనే "అమ్మగారూ డబ్బులియ్" అని అడుగుతాడనుకున్నా.

కాని వాడు నన్ను చూసి ఆనందపడి పోయి నవ్వుతూ "అమ్మగారూ ఫాంక్యూ" అన్నాడు.

నా పక్కనున్న కొత్తగావచ్చిన ఆఫీసు మేనేజరు 'ఫాంక్యూ' కాదురా 'థాంక్యూ' చెప్పు అన్నాడు. వాడికి 'థా' పలకదని అతనికి తెలీదు.

వాడు నన్ను చూసి మళ్ళీ సంతోషపడి పోతూ నవ్వి "అమ్మగారూ! నాకు జొరం వచ్చినప్పుడు నన్ను చూట్టానికి మాయింటి కొచ్చారా!" అన్నాడు.

"అవున్నా వచ్చాను! అది సరే 'అమ్మగారూ డబ్బులియ్.' అని అడగలేదేం" అన్నాను. వాడడక్కపోతే ఏదో వెలితిగా ఫీల్ అయిన నేను.

వాడు వాళ్ళమ్మవైపు ఒకసారి చూసి మళ్ళీ నావైపు తిరిగి అదే నవ్వుతో "డబ్బు లడగనమ్మగారూ: నా కోసం శానా డబ్బు లిచ్చారంటగా. మా అమ్మ చెప్పింది!" అన్నాడు తలవంచుకొని అమాయకమైన కృతజ్ఞత ప్రదర్శిస్తూ.

వాడి మాటలు విన్న నాకు వాడు అక్షరాలా నిజంగా శ్రీరామచంద్రుడిలా కనిపించాడు. ఆ మూడేళ్ళ బీద పిల్లవాడి కున్న జ్ఞానం చదువుకున్న మిగతా పని వాళ్ళకుంటే దేశం బాగుపడేదిగదా అని పించింది ఒక్క క్షణం.

నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. నేను వంగి వాడి రెండు చేతులు నా చేతుల్లోకి తీసుకుని. "ఆ డబ్బులు మీ అమ్మకిచ్చాను. నీ మందులకీ టానిక్కులకీ. నీకు 'చాక్లెట్లు' కావాలి గదోయ్!" అంటూ వాడి చేతుల్లో అయిదురూపాయలనోటుపెట్టాను.

వాడి ముఖం సంతోషంతోనూ. ఆనందంతోనూ విప్పారి నన్ను చూసి తృప్తిగా నవ్వాడు. "ఫాంక్యూ అమ్మగారూ" అంటూ. వాడి చిన్న కన్ను పూర్తిగా మూసుకు పోయింది.

*